

ఉగాది సంబరాల్లో మాట్లాడుతున్న జి.కిషన్‌రెడ్డి

## బిజెపి నగర కార్యాలయంలో ఉగాది పండుగ సంబరాలు

**హైదరాబాద్, మార్చి 30 ప్రభాతవార్త:** తెలుగు నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఐశ్వర్యవంతులుగా, సుఖశాంతులతో ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. ఆదివారం ఉదయం బిజెపి నగర కార్యాలయంలో ఉగాది విశ్వావసు నామ సంవత్సరం పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి జీవిత చరిత్రలో ఉగాది పండగకు ఘనమైన చరిత్ర ఉందన్నారు. చరిత్రని మరిచిపోకుండా జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు దీపక్‌రెడ్డి, మహాంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, నాయకుడు డా.ఎన్.గౌతంరావు, కార్పొరేటర్లు అమృత, ఉమామహేష్‌యాదవ్, డా.సమత, సుప్రీయ, సాధన ఠాకూర్, రమేష్‌యాదవ్, నందకిషోర్, చిట్టి శ్రీధర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్త

# స్వీట్స్ వెనుక దాగున్న చేదు నిజం

**హైదరాబాద్, మార్చి 30 ప్రభాతవార్త**

పండుగలు, పబ్బాలు, పార్టీలు, ఫంక్షన్‌లు.. ఇలా ఏ అకేషన్‌కైనా వెంటనే గుర్తొచ్చేది స్వీట్ హౌజ్. ఫంక్షన్‌కు ఉత్తచేతులతో ఏం వెళ్లాం..ఓ స్వీట్‌బాక్స్ తీసుకెళ్లాం.. చుట్టాలొస్తున్నారు.. స్వీట్స్ పట్రా.. అమ్మాయి టెన్త్ పాసైంది.. స్వీట్ తిని పిద్దాం.. పెళ్లి కుదిరిందిగా.. కంగ్రాచులేషన్స్..ఈ స్వీట్ తిను" ఇలా ప్రతి మూమెంట్‌ను స్వీట్‌తో సెలబ్రేట్ చేసుకోవడం ఇండియన్ కల్చర్‌లో భాగం అయిపోయింది. కానీ మనం తినే స్వీట్ వెనుక చాలా నిజాలు దాగున్నాయని గుర్తు చేస్తున్నారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. హైదరాబాద్‌లో పలు ఏరియాల్లో స్వీట్ హౌజ్‌లలో చేసిన తనిఖీలలో విస్తు పోయే నిజాలు వెలుగు చూశాయి. ఇన్నాళ్లుగా ఇలాంటి స్వీట్సా మనం తింటున్నది అని నోరెళ్లబెట్టాల్సిందే.

ప్రముఖ స్వీట్ షాపులో అయితే ఎలాంటీ కల్తీ ఉండదు..నాసిరకం ఉండదని అందరూ అనుకుంటారు. కానీ ఇక్కడ కూడా కల్తీ జరుగుతుందని విషయం ఇప్పుడు బయటపడింది. ఎందుకంటే ప్రముఖ స్వీట్ షాపులకు సరఫరా చేస్తున్నా తయారీ కేంద్రంపైన ఉగాది సందర్భంగా ఆదివారం మల్లాపూర్‌లోని ఒక స్వీట్స్ తయారీ కేంద్రం పైన ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో భయంకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సరైన పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ లోపం, ఆహార పదార్థాల లేబులింగ్, రికార్డుల గడువు ముగిసిన ఆహార పదార్థాలను చూసి అవాక్కయ్యారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా..దుర్గంధం వెదజల్లుతూ ఉన్నట్లు గుర్తించారు. ఈ దాడులలో 300 కిలోల ఎక్స్‌పైర్ అయిన ఫుడ్ ఇంగ్రీడియంట్స్ స్వాధీనం చేసుకున్నారు అధికారులు. స్వీట్స్ తయారీలో ఎలాంటి పరిశుభ్రత పాటించడం లేదు. గుట్కా తింటూ స్వీట్స్ తయారు చేస్తుండటాన్ని చూసి అధికారులు షాక్ అయ్యారు. అంతేకాకుండా అత్యధిక మోతాదులో స్వీట్స్‌లో ఫుడ్ కలర్స్ కలుపుతున్నారని చెప్పారు. ఇక్కడ తయారు చేసే స్వీట్స్ తింటే హెల్త్ ఇష్యూస్ ఖాయమని హెచ్చరించారు. స్వీట్ హౌజ్ ఓనర్స్‌పై చర్యలకు ఆదేశించారు. భయంకరమైన నిజాలతో వెంటనే దానిని సీజ్ చేయడం జరిగింది. స్వీట్ షాపులో మిగిలిపోయిన లేదా కాలం చెల్లిన స్వీట్స్‌ని అన్నింటిని ఇక్కడికి చేర్చి వాటితో మళ్లీ కొత్త స్వీట్స్ తయారు చేసి అదే స్వీట్ షాపులోకి పంపిస్తున్నారు. కాలం చెల్లిన స్వీట్స్‌ని రీసైకిల్ చేసి కొత్త స్వీట్స్‌పై కొత్త లేబులింగ్ చేసి తిరిగి షాపుల్లోకి సప్లై చేస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారుల విచారణలో బయటపడింది. దీంతో స్వీట్ షాపు కర్మాగారాన్ని వెంటనే అధికారులు సీజ్ చేశారు. దాని లైసెన్స్‌లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.





ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేసిన అపరిశుభ్రంగా ఉన్న స్వీట్లు తయారీ కేంద్రం



రవీంద్రభారతిలో జరిగిన కల్చరల్ ప్రోగ్రామ్‌లో నృత్య ప్రదర్శనలు చేస్తున్న కళాకారిణులు

# నగరం వ్యాప్తంగా విశ్వావసునామ సంవత్సర ఉగాది సంబురాలు

## -భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**చిక్కడపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:**

కొత్తసంవత్సరాన్ని 'విశ్వావసునామ సంవత్సర' నామసంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాదిని నగరంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు పచ్చి మామిడి, చింతపండు, వేపపూలు, బెల్లం, ఉప్పు, ఎండు మిరియాల పొడితో చేసిన సాంప్రదాయ ఉగాది పచ్చడిని సేవించారు. ఇది జీవితం అన్ని భావోద్వేగాల మిశ్రమం అని సూచిస్తుంది. రాష్ట్రప్రభుత్వం అధికారికంగా పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని రవీంద్రభారతిలో నిర్వహించగా శారదపీఠం పండితులు బాచంపల్లి సంతోష్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లుభటి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. నగరంలోని ప్రధాన దేవాలయాన్ని భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలలో పారాయణాలు, పంచాంగశ్రవణాలను నిర్వహించారు. హిందూ గృహాలన్నీ పువ్వులు, మామిడి, వేప ఆకులతో రుచికరమైన ఆలంకరణ తీపి-చేదు ఉగాది పచ్చడితో సహా ప్రత్యేక ఉగాది వంటకాలు చేశారు. చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం. వివేక్‌నగర్ శ్రీఆంజనేయ స్వామి దేవాలయం, లిబర్టీ టిటిడి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్, కీసరగుట్టలోని రామలింగేశ్వరస్వామి దేవాలయం, నాచారంగుట్టలోని శ్రీలక్ష్మినరసింహ స్వామి దేవాలయాలను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

**ఆంజనేయస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం**

**చిక్కడపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:** విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా



వివేక్‌నగర్ శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది.

ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం, ముఖ్య అర్చకులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, అర్చకులు కందాళ వెంకటాద్రి. కమిటీ సభ్యులు జి.పద్మావతి, నిర్మల, ముక్కా రామకృష్ణ, గండి హరీష్, నెల్లి శ్యామ్ కుమార్‌మూదిరాజ్, నీతారాణి, ఎం.లక్ష్మినారాయణ, కంది సుబ్బారావు, దాసరి నవీన్ ప్రసాద్, వెన్నెల కంటి వెంకటశివకుమార్, కొత్తూరి వెంకటప్రతాప్ కుమార్, లోకనాథ్, ఎ.వెంకటరావు, మురికి గణేష్, ఎం.బి.రామకోటేశ్వరరావు, ఒరుగంటి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీగణపతి దేవాలయంలో...**

ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో విశ్వావసు నామసంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ మారిశెట్టి నర్సింగరావు, ఈవో లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 'శ్రీ విశ్వావసు నామ సంవత్సర కవి సమ్మేళనంలో కవులకు సత్కారం

**కుత్బుల్లాపూర్, మార్చి30 ప్రబాతవార్త :** రవి కాంచనిచోటును కవి కాంచునని నానుడికి నిదర్శనంగా కవులు కళాకారులు తమ కలాలకు, గళాలకు మరింత పదునుపెట్టాలని ప్రముఖ కవిసామ్రాట్ డాక్టర్. ఆలపాటి పిలుపునిచ్చారు. 'శ్రీ విశ్వావసు నామ సంవత్సర ' ఉగాధి కవిసమ్మెళనం చైతన్య కళానికేతన్ సాహితీసంస్థ నిర్వాహకులు, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యానికేత్ చైర్మెన్, కరస్పాడెంట్ శివరాత్రి యాదగిరి ప్రధాన కార్యదర్శి వాకిటి రామిరెడ్డిల ఆధ్వర్యంలో మగ్ధూంనగర్‌లో ఏర్పాటుచేసిన ఉగాది కవిసమ్మెళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గొప్ప ఆలోచణాశక్తితో రప్పించి మెప్పించడం కేవలం కవులతోనే సాధ్యమన్నారు. ప్రముఖ కవులు కె.ఎల్.కామేశ్వరరావు, గంటా మనోహార్‌రెడ్డి, మోటూరి నారాయణరావు, కూర్మాచలం శంకరస్వామిలతో ఆధ్వర్యంలో జ్యోతిప్రజ్వాళన చేశారు. తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను శతాబ్దాలకాలంలో కాపాడుకుంటూనే భావితరాలకు కవులు, కవితల ప్రధాన్యతను అందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నేటితరాలకు గతమూడు దశాబ్దాలుగా ప్రోత్సహిస్తూ, కవుల ఉన్నతిని గుర్తిస్తూ సత్కరిస్తున్న చైతన్య కళానికేతన్ నిర్వాహకులు అభినంద నీయులన్నారు. కవులు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నందున రెండు తెలుగురాష్ట్ర ప్రభుత్వాలు కవుల కుటుంబాల సంక్షేమానికి శ్రీకారం చుట్టాలన్నారు. నేటి శాస్త్ర, సాంకేతిక అభివృద్ధికి ధీటుగా తెలుగుబాషా ప్రాముఖ్యాన్ని మరింత విస్తరించేందుకు ప్రభుత్వాలు చేయూతనివ్వాలని సూచించారు. సుమారు 50 మంది కవులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించి సభికులను మంత్రముగ్ధులను చేశారు. కార్యక్రమంలో కవులు మేడ రాజేశ్వరీ, చల్లా సరోజిని, వేముల జ్యోతి, గౌతమి, డాక్టర్.వంగరి విష్ణు, డాక్టర్. సృజనాకర్, శ్రీహారీ దేగేకర్ కాంతారెడ్డి, వేముల సత్యనారాయణ, అమృత్‌రెడ్డి, ఈశ్వర్ పాల్గొన్నారు.

## నేడు జూ పార్కు తెరిచి ఉంటుంది

**చార్మినార్,మార్చి 30 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కు ఈ నెల 31వ తేదీ సోమవారం తెరిచి ఉంటుందని జూ పార్కు క్యూరేటర్ జె,వసంత తెలిపారు.ప్రతీ సోమవారం జూ పార్కుకు సెలవు దినం అయినప్పటికి పిసిసిఎఫ్ ఆదేశాలు మేరకు 31వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలు వరకు జూ పార్కు తెరిచి ఉంటుందని ఆమె తెలియజేశారు.

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలో రంజాన్ వేడుకలు

**చిక్కడపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల్లో ఆదివారం సాయంత్రం రంజాన్ వేడుకలను నిర్వహించారు. మమసామరస్యానికి ప్రతీకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ముస్లింలకు ఇఫ్తార్ తోఫా అందించి 'ఈద్ ముబారక్' తెలిపారు. ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ విష్ణుప్రియ పాల్గొన్నారు. ఇందులో భాగంగా ముస్లిం సిబ్బంది ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అన్ని పండుగలతో పాటు రంజాన్ పండుగను కూడా కళాశాలలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీ, ఫ్యాకల్టీలు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ వేడుకలు

**ఉప్పల్, మార్చి 30 ప్రభాతవార్త :** రంజాన్ వేడుకలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఆదివారం చిలుకానగర్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ, పెద్ద మసీదు, ఇందిరానగర్, కల్యాణపురి తదితర ప్రాంతాల్లోని మసీదులో జరిగిన ఇఫ్తార్ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఇఫ్తార్ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్, ఏదుల కొండల్‌రెడ్డి, కె.జగన్, ఎం.శ్రీనివాస్, పోటోబాలు, శ్యామ్, మసీదు కమిటి సభ్యులు యూసుఫ్, హనీఫ్, గౌస్,పరూక్, మగ్గం, బాబా, అసద్, మక్బూల్, అక్రమ్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

**రామంతాపూర్‌లో...**

**ఉప్పల్, మార్చి 30 ప్రభాతవార్త :** రంజాన్ వేడుకలు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం రామంతాపూర్ ఇందిరానగర్ మసీదులో మసీదు ఈ రెహమాన్‌లో ఎండిఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు ఆనందోత్సవాలతో వేడుకలు చేసుకుంటున్నారని, ప్రభుత్వం నుంచి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి తౌఫిక్, ఏ బ్లాక్ కార్యదర్శి సుర్వి మురళీగౌడ్, డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీక్, మహ్మద్ షకీల్, మహ్మద్ మతిన్, షఫీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్, నామ్ రాజిరెడ్డి, సుధాకర్, ఉపేందర్‌రెడ్డి, పూస సత్తయ్య, బెస్త భాస్కర్, సందీప్, ఆదినారాయణగౌడ్, సందీప్, భాస్కర్,అరుణ్‌సాయి, చిన్న, శంకర్, స్వామి, మధు పాల్గొన్నారు.

## హైకోర్టు బార్ అసోసియేషన్ కార్యదర్శిగా అనిరుద్

**ఉప్పల్, మార్చి 30 ప్రభాతవార్త :** హైకోర్టు బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా రామంతాపూర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది నెల్లికొండ అనిరుద్ ఎన్నికయ్యారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి పసుపులేటి రాధికపై ఆయన 255 ఓట్ల అధిక్యతతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బార్ అసోసియేషన్‌లో తన విధులను సక్రమంగా నిర్వహిస్తానని, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ సందర్భంగా సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన అనిరుద్‌ను పలువురు ఘనంగా సత్కరించారు.

## రామంతాపూర్‌లో ఉగాది పంచాంగం అవిష్కరణ

**రామంతాపూర్, మార్చి 30 ప్రభాతవార్త :** హృదయ భారతి ( స్వర్ణ పుష్పం) ట్రస్ట్ చైర్మన్ డా.ముక్కపాటి మంగళ ఆధ్వర్యంలో రూపొందించిన కొత్త సంవత్సరం ఉగాది పంచాంగాన్ని శనివారం రామంతాపూర్ ప్రణవ ఆశ్రమం పీఠాధిపతి సత్యానందస్వామి, ప్రముఖ కవులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, మసన చెన్నప్ప అవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తిథి, వారం, నక్షత్రం, కరణం, యోగం ఐదు బాగాల కలయికే పంచాంగం అని సూచించారు. పంచాంగం శుభ ముహుర్తం, దుర్ముహర్తం తెలుపుతాయని, ఈ విశ్వవాసు నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి అన్ని శుభాలే కలుగుతాయని తెలిపారు. అనంతరం ప్రముఖ జ్యోతిష్యం పండితులు వాసం పాండు పంచాగం శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో కవులు బ్రహ్మాచారి, కపర్థీశ్వర్‌రావు, విశాలాక్షి, గణేష్, ప్రభాకర్‌చారి, నారాయణ, దైవాదినం తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ శివాలయానికి వెండి నాగాభరణం విరాళం

**సరూర్‌నగర్, మార్చి 30 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని శ్రీమహాదేవర రామలింగేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కుమారులు శివకాంత్‌రెడ్డి, ఓంకాశిరెడ్డి సుమారు రూ.1.50 లక్షల విలువ చేసే వెండి నాగాభరణాన్ని విరాళంగా అందజేశారు. ఉగాది పర్వదినం రోజు ప్రత్యేకంగా స్వామి వారి అలంకారం కోసం గ్రామానికి చెందిన బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సమక్షంలో శివకాంత్ రెడ్డి, ఓంకాశీరెడ్డి కుటుంబీకులతో కలిసి ఆలయ కమిటీ చైర్మన్ టేకుల శశిధర్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఇక్కె మాధవిశ్రీనివాస్, పగడాల ఉమేష్‌లకు అందజేశారు. అనంతరం పూజారులు వెండి నాగాభరణాన్ని శివలింగానికి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, తూళ్ళ నరహరిగౌడ్, ఇక్కె శ్రీశైలం పాల్గొన్నారు.

## జిల్లెలగూడలో మన్ కీ బాత్‌ను వీక్షించిన నేతలు

**సరూర్‌నగర్, మార్చి 30 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడి మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన పలువురు బిజెపి నాయకులు సామూహికంగా వీక్షించారు. పార్టీ నాయకుడైన జిల్లెలగూడ నివాసి సిద్దాల శ్రీనివాస్ నివాసంలో కార్పొరేషన్ బిజెపి-2 అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు గాజుల మధు, బచ్చనమోని కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, శ్రీను నాయక్‌లతో పాటు శశిభూషణ్, నర్రా రవీంద్ర తదితరులు వీక్షించారు.

# టిటిడి శ్రీవారి దేవాలయంలో 'ఉగాది అస్తానం-పంచాంగ శ్రవణం'



శ్రీవారి దేవాయలంలో ఉగాది అస్తానం నిర్వహిస్తున్న పూజారులు

**సైఫాబాద్, మార్చి 30 ప్రభాతవార్త:**

ఉగాది పండువ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో 'ఉగాది అస్తానం', నూతన తెలుగు 'విశ్వావసునామ సంవత్సరం-2025 పంచాగం' శ్రవణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. తొలుత శ్రీవారికి ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు స్నపన తిరుమంజనం జరిగాయి. అనంతరం డా.అనంతలక్ష్మిచే పంచాంగ శ్రవణం కొనసాగింది. ఉగాదిని పురస్కరించుకుని టిటిడి దేవాలయాన్ని పూల మాలలతో మామిడి ఆకుల తోరణాలతో అందంగా అలంకరించింది. రంగురంగల విద్యుత్ దీపాలతో దేవాలయాన్ని అలంకరించింది. ఉగాది పండువను పురస్కరించుకుని ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని భక్తులు ఎంతోఅసక్తితో అలకించి తృప్తిని పొందారు. అనంతరం భక్తులకు పూజరులు తీర్థప్రసాదాల వితరణ గావించారు. రోజు వారిలాగానే నేడు అన్నదానంవితరణ కార్యక్రమం జరిగింది. టిటిడి ఎఈఓ రమేష్, ఉద్యోగులు శ్రీనివాసప్రభు, మణికంఠ, లక్ష్మిపతి, దేవాలయం సిబ్బంది, శ్రీవారి సేవకులు భక్తులకు సేవలు అందించారు.

**6న శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం**

ఏప్రిల్ 6వ తేదీన శ్రీవారి దేవాలయంలో శ్రీరామనవమి పండువను పురస్కరించుకుని ఘనంగా శ్రీసీరాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఎఇఓ రమేష్ చెప్పారు. 6వ తేదీ ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు దేవాయలంలో శ్రీ సీతారాముల వారికి స్నపన తిరుమంజనం కార్యక్రమం కొనసాగుతుందని, 10 గంటల నుంచి 1 గంట వరకు మేళ తాళాలు, సన్నాయి సంగీతం, వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ముత్యాల తలంబ్రాలతో శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సవం రంగ, రంగ వైభవంగా జరుగుతుందని ఆయన వివరించారు. శ్రీసీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త ఫీడర్లు

**ఉప్పల్, మార్చి 30 ప్రభాతవార్త :**

విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా అదనంగా కొత్త విద్యుత్ పీడర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ ఎస్‌పిడిసిఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ పరూక్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ హెచ్‌ఎండిఏలోని మినీ శిల్పారామంలో రూ.8.5 కోట్ల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఉప్పల్ భగాయత్ కొత్త సబ్ స్టేషన్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎంజి కామేష్, డైరెక్టర్ సాయిబాబా, హబ్సిగూడ సూపరిడెండింగ్ ఇంజనీర్ పి.బ్రహ్మం, డిప్యూటి ఇంజనీర్ టెక్నికల్ సూర్యనారాయణ, ఎడిఇ రవీందర్, ఎఇ కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులతోకలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ పరూక్ మాట్లాడుతూ విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్టుగా నాణ్యమైన విద్యుత్ సరఫరా వినియోగదారులకు అందజేస్తున్నామని తెలిపారు. మెరుగైన విద్యుత్ సేవలను అందించడంతోపాటు, ఎలాంటి ప్రమాదాలకు తావు ఇవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. హబ్సిగూడ సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.బ్రహ్మం మాట్లాడుతూ సిఎండి ముషారఫ్ పరూక్ సహకారంతో వేసవిలో యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రూ.147 కోట్ల నిధుల వెచ్చించి కొత్త సబ్ స్టేషన్లు, పవర్ ట్రాన్స్‌పార్మర్లు, కొత్త లైన్లు వేస్తున్నామని తెలిపారు. వినియోగదారులు తమ సమస్యలు ఉంటే 1912కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఉప్పల్ శిల్పారామం వద్ద కొత్త సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న విద్యుత్ శాఖ ఎండి ముషారఫ్ పరూఖ్


రెడ్డి సంఘం భవాన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

## మనూర్‌లో రెడ్డి సంఘం భవన నిర్మాణానికి శ్రీకారం

**మనూర్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం రెడ్డి సంఘం భవన నిర్మాణానికి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించిన పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవ్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, నాయకులు రాఘవచారి జోషి, మారుతిరెడ్డి, ఆర్ సంగారెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నారాయణరెడ్డి, భూమ్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సిద్దారెడ్డి, హనుమారెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డవ్వూర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభం

**మనూర్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని డవ్వూర్ గ్రామంలో లొంక ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆదివారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేకర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు చంద్రశేఖర్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్ధ ప్రసాదాలు, పచ్చడిని అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. చలివేంద్రంలో బాటసారులకు కలిగే ప్రయోజనాలపై చంద్రశేఖర్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ఓంప్రకాస్, రాజు, అశోక్‌రావు, శివాజీరావు, రాజు, వెంకట్ పాల్గొన్నారు.

## ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా నర్సయ్య

**జహీరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా బి.నర్సయ్యను ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ భవనం లో పూర్వ కన్వీనర్ రాంచందర్ భీంవంశీ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నూతన ఉత్సవ కమిటిని ఏర్పాటు చేసుకున్నారు. కమిటి కన్వీనర్‌గా బి నర్సయ్య (ఉపాధ్యాయులు), కోశాధికారిగా కె బిచ్చయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా మొగులయ్య గౌతమ్, యం అశోక్‌కుమార్‌లు వ్యవహరించారు. జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు కో-కన్వీనర్లను, ప్రచార కమిటి, ఫైనాన్స్ కమిటి, సాంస్కృతిక కమిటి, డీజే కమిటి, డెకోరేషన్ కమిటి, కొనుగోలు కమిటి, ఫ్లెక్సీల కమిటి, క్రమ శిక్షణ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## విశ్వకర్మ యువజన నూతన కార్యవర్గం


నూతన కార్యవర్గ దృశ్యం

**బెజ్జంకి, మార్చి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలోగల విశ్వకర్మ యువజన సంఘంన నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వకర్మ యువజన సంఘం అధ్యక్షులుగా రేవోజు రమేష్, ఉపాధ్యక్షులు రేవోజు తిరుపతి, కార్యదర్శి నాగరాజు, కోశాధికారిగా తిరుపతి, జాయింట్ సెక్రటరీ రాజశేఖర్, రమణ, నాగరాజు లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ సంఘం అభివృద్ధి ఎల్లప్పుడూ తోడ్పడుతూ, సంఘం సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సభ్యులు తెలిపారు.

## మండలానికి అగ్రికల్చర్ బిఎస్సీ కళాశాల గురుకుల కళాశాల మంజూరు


ఉత్తర్వులు చూపుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

**బెజ్జంకి, మార్చి 30, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి అగ్రికల్చర్ బిఎస్సీ కళాశాల, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మంజూరైనట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం తెలిపారు. ప్రస్తుతం కోరుట్లలో ఉన్న వ్యవసాయ కళాశాలను బెజ్జంకి మండలానికి మార్చాలని ప్రభుత్వ నిర్ణయంతో ఈనెల 28న ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో కళాశాల, గురుకుల పాఠశాల ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు, మంజూరు చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు రత్నాకర్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ పులి సంతోష్‌గౌడ్, నాయకులు బైరి సంతోష్, సంతోష్‌లు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో ఘనంగా కుస్తీ పోటీలు

**సిర్గాపూర్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం కుస్తీపోటీలు రసవత్తరంగా సాగాయి. మండలంలోని ఆయా గ్రామాల మల్లయోధులతో పాటు ఇరత జిల్లాలు, కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి మల్లయోధులు చేరుకుని కుస్తీ పట్టు పట్టుకు తొడకొట్టారు. 100 రూపాయల నుంచి 5వేల రూపాయల వరకు కుస్తీ పోటీలు కొనసాగాయి. కుస్తీ పోటల్లో గెలుపొందిన మల్లయోదులకు మాజీ ఎంపిటిసి సభ్యులు సంజీవరావు, రాజ్‌కుమార్, గ్రామ ప్రముఖులు మారుతి పాటిల్, యువకులు ప్రశాంత్ పాటీ,, కిషోర్ పాటిల్, శివస్వామి, రాజాగౌడ్, నర్సాగౌడ్, ఆంజగౌడ్‌లు బహుమతులు అందచేశారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

**జహీరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని ఆదివారం నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో ప్రజలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలలో పురోహితులు పంచాంగ శ్రావణం చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ రుక్మిణి పాండు రంగ స్వామి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం పంచాగాన్ని పట్టణ పురోహితులు వెంకట్‌జోషి ఆధ్వర్యంలో పంచాంగ శ్రావణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు పచ్చడిని అందించి పండగు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజగోపాల్, కార్యదర్శి నామ రవికిరణ్, కోశాధికారి అల్లాడి కృష్ణ, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**వికాస తరంగణి ఆధ్వర్యంలో..**

వికాస తరంగణి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను పట్టణంలోని ఆదర్శ్ నగర్ పార్కులో ఘనంగా జరుపుకున్నారు. వికాస తరంగణి అధ్యక్షులు అల్లాడి వీరేశం గుప్తా, పురోహితులు గిరిష్‌జోషిల ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను నేత్ర పర్వంగా జరుపుకున్నారు. వికారాబాద్‌కు చెందిన అవదాని ములుగు అంజయ్య ఉగాది పండగ, హిందూ సంస్కృతి సాంప్రదాయాలు గురించి వివరించగా భక్తులు ఆసక్తిగా తిలకించారు.


పాండురంగస్వామి ఆలయంలో పంచాగ శ్రవణంచేస్తున్న పురోహితులు

# ఘనంగా ఉగాది వేడుకలు

**కొమురవెల్లి, మార్చి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అయా గ్రామాల్లో తెలుగు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తీపి, వగరు, చేదు తదితర షడ్రుచల సమ్మేళనం ఉగాది పచ్చడిని సేవించారు. మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే దేవాలయం అవరణలో పూజారి మహంతయ్య పంచాంగాన్ని పఠించారు. కార్యక్రమంలో ఈవో రామాంజనేయులు, ఏఈవో శ్రీనివాస్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు, ఒగ్గుపూజారులు, అలయ సిబ్బంది, భక్తులు, వేద పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకలు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో పంచాంగ పఠనం చేశారు. నూతన వస్త్రాలను ధరించిన ప్రజలు పిండి వంటలతో సందడి చేశారు. నంగునూరు, గట్ల మల్యాల, అక్కెనపల్లి, ఖాత, బద్దిపడగ, నర్మెట్ట, ముండ్రాయి, పాలమాకుల, రాజగోపాల్‌పేట, సిద్దన్నపేట తదితర గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షడ్రుచల సమ్మేలనంగా ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.


కొమురవెల్లి దేవాలయంలో పంచాగ శ్రవణం గావిస్తున్న దృశ్యం

కార్యక్రమాల్లో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరు మండలంలోని అయా గ్రామాల్లో ఆదివారం శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగ ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని చిన్నకోడూరు, చంద్లాపూర్, విఠలాపూర్, మాచాపూర్, మైలారం, ఇబ్రహీంనగర్‌తో పాటు అయాగ్రామాల్లో పంచాయతీల వద్ద పంచాగ శ్రవణం గావించారు. అయా కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల కేంద్రంలోని చిన్నకోడూరులో గంగపుత్ర సంఘంలో ఫిషరీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. పురోహితులు సంతోష్ పంచాంగ శ్రవణాన్ని పఠించారు. కార్యక్రమం లో గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.


కేతకి ఆలయంలో పంచాగ శ్రావణం దృశ్యం

## కేతకి ఆలయంలో పంచాగ శ్రవణం

**ఝరాసంగం, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో ఉగాది పర్వదినం శ్రీవిశ్వావసు నామ సంవత్సరాన్ని పురష్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ శివరుద్రప్ప, అర్చకులు బసయ్యాస్వామి, హరికిషన్ జోషి, నాగయ్యాస్వామి, సంగయ్యాస్వామి, మాజీ ఎంపిపి అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, నాయకులుః శేఖర్ పాటిల్, రుద్రయ్యాస్వామి, రాజేందర్ సింగ్ తదితరులు పాల్గొనగా పంచాగ శ్రావణం చేశారు.

**కాళ్లకల్ హనుమాన్ దేవాలయంలో...**


హనుమాన్ దేవాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న దృశ్యం

**మనోహరాబాద్, మార్చి 30 ప్రభాతవార్త:** మనోహరాబాద్ మండలం కాళ్లకల్ హనుమాన్ దేవాలయంలో ఉగాంది పండుగను పురస్కరించుకొని ఆదివారం వేద పండితులు కిరణ్ కుమార్‌చే పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు, కాళ్లకల్ తాజా మాజీ సర్పంచి నత్తి మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు పరం రవి, ప్రభాకర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్ గుప్త, ఎల్లేష్ యాదవ్, మురళి, పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు

**న్యాల్‌కల్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం తెలుగు నూతన సంవత్సరం శ్రీ విశ్వావసునామ సంవత్సరాన్ని భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పండగను పురస్కరించుకుని మండలంలోని రేజింతల్, హద్నూర్ గ్రామాల శివారులోని స్వయంభూ శ్రీ సిద్దివినాయక, శ్రీ వరసిద్ద వినాయక, రాఘవాపూర్ గ్రామ శివారులోని పంచవటి క్షేత్రం, మల్లి శివారులోని శ్రీ నవనాథ్ సిద్దేశ్వర ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరకుని ఆలయాల్లో అర్చకులు వేద మంత్రాలు పఠిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. న్యాల్‌కల్‌లోని రామలింగేశ్వర ఆలయంలో వేద బ్రాహ్మణులు గిరిష్ మహారాజ్, హద్నూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో వేద బ్రాహ్మణులు పునీత్ దీక్షితులు పంచాగ పఠనం చేశారు. న్యాల్‌కల్ కార్యక్రమంలో న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి నాయకులు సతీష్‌కులకర్ణి, నర్సింహారెడ్డి, సత్యనారాయణ, రాంచదర్, బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్, ట్రాక్టర్ ఢీ

### ఒకరి పరిస్థితి విషయం

**కొండాపూర్, మార్చి 30 ప్రభాతవార్త:**

వికారాబాద్ నుండి సంగారెడ్డిలో మెరుగైన చికిత్సకు శనివారం వేగంగా వెళుతున్న ఎన్ఎస్ అంబులెన్స్ (టీఎస్ 34 ఎఫ్ 7647) జాతీయ రహదారిపై మల్కాపూర్ చింతల్ సమీపంలో ఉన్న వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ ముందున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టినట్లు సమాచారం. అంబులెన్స్ డ్రైవర్ అజాగ్రత్తగా వల్ల యాక్సిడెంట్ కావడం జరిగిందని స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. గాయపడ్డ వారిని చికిత్స కొరకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.


మహ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

## జహీరాబాద్‌లో ఇఫ్తార్ విందు

**జహీరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో ఆదివారం తన నివాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకు హాజరైన ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఇఫ్తార్ విందును ఆరగించారు. ఇఫ్తార్ విందుకు డిసిఎంఎస్ చైర్మన్ ఎం శివకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ జి గుండప్ప, ఆయా పార్టీల నాయకులు విజయ్‌కుమార్, సంజీవరెడ్డి పాండురంగారెడ్డి, ఎంజి రాములు యాదవ్, నరేష్‌గౌడ్, రాములు నేత, అరుణ్ కుమార్,, శ్రీకాంత్ రెడ్డి, మోతిరామ్, లుక్మాన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సామాగ్రి పంపిణీ

**నారాయణఖేడ్, మార్చి 30 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ఆదివారం లయన్స్ క్లబ్ వ్యవస్థాపక చైర్మన్, శాసన సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి గృహంలో వారి సహోదరులు లయన్స్ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా పది మందికి ఆర్థిక అవసరాలు ఉన్న నిరుపేద మైనారిటీ కుటుంబాలకు రంజాన్ పండుగ సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ డిస్టిక్ డైరెక్టర్ పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో నిరంతర సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం, ఉచిత కంటి వైద్య శిబిరాలు, విద్య సామాగ్రి పంపిణీ ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప పరిణామమన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఆర్థిక అవసరాలు ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇదేవిధంగా లయన్స్ క్లబ్ మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు, సభ్యులు వందరినాథ్, చంద్రశేఖర్, రవికుమార్, రాజకుమార్ అబ్రార్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

**హుస్నాబాద్ రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** పట్టణంలోని శివాలయంలో ఆదివారం రోజున ఉగాధి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ త్రైత సిద్దాంత యుగాది తెలుగు క్యాలెండర్‌ను ఆలయ అర్చకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి వారు రచించిన ఈ తెలుగు క్యాలెండర్‌లో భగవద్గీత వచనాలను జోడించి సామాన్యులకుఏ సైతం తెలుగు పండగలు, నెలలు వాటి విశిష్టతను గురించి వివరించే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, మాజీ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, త్రైత సిద్దాంతం ప్రభోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు నిరంజన్, శివనారాయణసింగ్, వెంకట్, రాకేష్, సతీష్, చారి, రేవతి, రాణి, స్రవంతి, కల్పన, క్షేత్రజ్ఞ, ఉన్నారు.


తెలుగు క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## రాజారామ్ తండాలో పంచాగ శ్రాణం

**కంగ్టి, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాజారాం తండాలో ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పురోహితులు శ్రీను మహారాజ్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపి పంచాగ శ్రాణవం చేశారు. ముందుగా తండాలోని భవానిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండా వాసులు అమ్మవారిని దర్శించుకుని పంచాగ శ్రవాణాన్ని వీక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖీరునాయక్, పల్లవి పర్శురామ్, మాజీ ఎంపిటిసి సభ్యులు గంగారాం, మణిరం నాయక్, కారోబార్ మణికం మోదీన్, రాంకిషన్, రాములు, రాజేందర్, శంకర్ పాల్గొన్నారు.

## కంగ్టిలో ఘనంగా ఉగాది సంబరాలు

**కంగ్టి, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఆదివారం ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. కంగ్టిలోని సుభాష్‌చందర్ కూడలి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెడ్డులో శ్రీ మాధవానంద సరస్వతి మహారాజ్ సూచనల మేరకు కోటగిరి వినోద్ కుమార్, కొటగిరి గణేస్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడిని ప్రజలకు పంపిణి చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయంలో పూర్వ విద్యార్థులు ప్రత్యేక పూజలు

**సదాశివపేట, మార్చి 30, ప్రభాతవార్త:** పట్టణంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరాన్ని (ఉగాది)ని పురష్కరించుకుని పూర్వ విద్యార్థులు ఆలయ అర్చకులు బసవరాజు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో పూజల అనంతరం స్వామి వారికి షడ్రుచుల పచ్చడిని నైవేద్యంగా సమర్పించి పూర్వ విద్యార్థులకు అందచేశారు. ఆలయ అర్చకులు పంచాగ శ్రావణం చేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని పూర్వ విద్యార్థులు, తెలంగాణ మంజీర రైతు సమాఖ్య అధ్యక్షులు పృథ్వీరాజ్‌లు వేడుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గంట శివయ్య, పృథ్వీరాజ్, శంకర్, రాజు, కృష్ణ, నర్సింగ్‌రావు, చిన్న పటేల్, శ్రీనివాస్‌రెడ్డి, రవి, సంగమేశ్వర్, శ్రీశైలం, నందు, రజనీకాంత్, నాగరాజు, రామకృష్ణ, శంకరప్ప తదితరులు ఉన్నారు.

## నల్లపోచమ్మను దర్శించుకున్న భక్తులు

**మనూర్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువున్న నల్లపోచమ్మ ఆలయం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయానికి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు విశ్వావసనామ సంవత్సర పంచాగ శ్రావణాన్ని పురోహితులు వినిపించారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్

**చిన్నకోడూరు, మార్చి 30, ప్రభాతవార్త :** పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కమ్మర్లపల్లి గ్రామానికి చెందిన బైకెన్ లచ్చవ్వకు మంజూరైన సిఎం సహాయ నిధి చెక్కును ఆదివారం అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల రాజేష్, సంద బోయిన పర్శరాం, కొమ్ము ప్రశాంత్, ఉడుత ప్రశాంత్, ఉడుత జయంత్, గణేష్, నముండ్ల వినోద్, జక్కుల నాగరాజు, కాల్వ జగన్ పాల్గొన్నారు.

## మిన్‌పూర్‌లో చలి వేంద్రం ఏర్పాటు

**పుల్‌కల్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిన్‌పూర్‌లో సింగూరు-సంగారెడ్డి ప్రధాన రహదారిపై బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ ప్రారంభించారు. చలివేంద్రంతో బాటసారులకు కలిగే ప్రయోజనాలను ఎస్ఐ వివరించారు.

**శివంపేటలో...**

చౌటకూరు మండల పరిధిలోని శివంపేటలో సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161వ జాతీయ రహదారిపై బస్టాండ్ వద్ద గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ నత్తి పాపయ్య తనయుడు నత్తి సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పట్లోళ్ల రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు కిరణ్‌గౌడ్, కొత్తగడి మల్లికార్జున్‌గౌడ్, ఉప్పరి నాగమల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో ఘనంగా ఉగాది వేడుకలు

**అల్లాదుర్గం, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు మండలంలోని గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వర్, జహరన్‌దిబ్బ, చేవెళ్ల,, మాందాపూర్ వెంకట్‌రావు పేట, రెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం ఉగాది పర్వదినాన్ని భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. అల్లాదుర్గంలో భక్త మార్కండేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, వేద పండితులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. అల్లాదుర్గంలో శిలాన్ కోట అర్చకులు నారాయణచారి, మార్కండేశ్వర ఆలయంలో పంచాగ శ్రవణం వినిపించారు. ఆయా కార్యక్రమాల్లో మెదక్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కాల రాములు, మార్కండేశ్వర ఆలయ కమిటి అధ్యక్షులు వై వెంకటేశం, పద్మశాలి సంఘం అధ్యక్షులు కాల రాములు, మాజీ సర్పంచ్‌లు కురుమ నర్సింలు, సోని శివరాం రాథోడ్, రంజిత్, వట్టిపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎం రాజు, నాయకులు గోండ్ల సాయిలు, చేతయ్య, రాజు, డాక్టర్ యాదగిరి, మిద్దె బేతయ్య, నీళ్ల సాయిలు, వడ్ల నారాయణ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

**నారాయణఖేడ్, మార్చి 30 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా భోజిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డిలు సంయుక్తంగా ఘనంగా శాలువా కప్పి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


భోజిరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే సోదరులు

## బ్రిడ్జి కింద ఇరుక్కుపోయిన కంటైనర్

**అల్లాదుర్గం, మార్చి 30, ప్రభాతవార్త:** ప్రభుత్వం కోట్లాడి రూపాయలతో నిర్మించిన 161 జాతీయ రహదారి నిర్మాణాలు అధికారులు, కాంట్రాక్టర్‌లు ఇష్టారీతిగా నిర్మించడంతో వాహనాల చోదకులు అవస్థలకు గురికావాల్సి వస్తోంది. 161 జాతీయ రోడ్డు నిర్మాణం బాగానే ఉన్నా రోడ్డు కింది నిర్మించిన వంతెన ఎత్తును పెంచి నిర్మించకపోవడంతో భారీ వాహనాలు అటు గుండా వెళ్లలేకి, తిరిగి వెనక్కి రాలేక వంతెన ప్రాంతంలో వాహనాలు ఇరుక్కుపోయి వాహనాల చోదకులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. శనివారం రాత్రి ఓ భారీ కంటైనర్ అల్లాదుర్గం చౌరస్తా వద్ద బ్రిడ్జి కింద ఇరుక్కుపోవడంతో వాహనచోదకులతోపాటు అటు వెళ్లే ప్రయాణికులు అవస్థలకు గురికావాల్సి వచ్చింది. 2017లో 120 కిలో మీటర్ల మేర నిర్మించిన 161వ జాతీయ రహదారి 2021లో పూర్తయిన రోడ్డుకు అల్లాదుర్గం బ్రిడ్జి వద్ద వంతెన ఎత్తు తక్కువగా నిర్మిండంతో నారాయణఖేడ్ వైపు నుంచి హైద్రాబాద్‌కు వెళుతున్న ఓ కంటైనర్ శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో వంతెన కింద ఇరుక్కుపోయింది. కంటైనర్ డ్రైవర్ చాకచక్యంగా వంతెన నుంచి వాహనాన్ని తప్పించి సురక్షితంగా ప్రమాదం చోటు చేసుకోకుండా వాహనాన్ని బయటకు తీయగలిగాడు. గతంలో పలుమార్లు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. తరుచూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని జాతీయ రహదారుల సంబంధిత అధికారులు ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


అల్లాదుర్గం వంతెన కింద ఇరుక్కుపోయిన భారీ కంటైనర్

# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఆవులతో కలిసి రైతుల రిలే నిరాహార దీక్ష

**గుమ్మడిదల, మార్చి 30 ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారానగర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా 54వ రోజైన ఆదివారం గుమ్మడిదల మండల కేంద్రంలో జేఏసీ పిలుపు మేరకు రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానందరెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఆవులతో కలిసి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి మాట్లాడుతూ పచ్చని ప్రకృతి ఒడిలో డంపింగ్ యార్డు నిర్మాణం చేపడితే దాని నుండి వచ్చే నష్టం భారీగా ఉంటుందని, భూమి, ప్రకృతి, పశుసంపదను కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉందని, డంపింగ్ యార్డుకి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని కోరారు. డంపింగ్ యార్డు ఏర్పాటు కోసం ఇచ్చిన అనుమతులను ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకొనే వరకు ప్రజలు స్వచ్ఛందంగా రిలే నిరాహార దీక్షలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, పోచగారి మోహన్ రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, బుచ్చగారి బాల్ రెడ్డి, రాంరెడ్డి, పోర్చుగారి రవీందర్ రెడ్డి, ముత్యాల రవీందర్ రెడ్డి, రంగారెడ్డి, పుట్ట ఎల్లయ్య, కృష్ణ, శ్రీను, రైతు సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఆవులతో కలిసి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న రైతులు

**ఉగాది వేడుకలు రిలే నిరాహార దీక్షలోనే..**

**గుమ్మడిదల, మార్చి 30 ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామంలో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా చేస్తున్న రిలే నిరాహారా దీక్ష 54వ రోజుకు చేరింది. ఆదివారం ఉగాది సందర్భంగా ఉగాది వేడుకలను రిలే నిహార దీక్ష లోనే కుటుంబ సమేతంగా నిర్వహించారు. నల్లవల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం, భూసు పోషణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భూమ్యాను కాపాడాలని మట్టికి పూజ చేయడం జరిగింది.

అలాగే గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారులు కురుమ పాపయ్య, కురుమ కొమురయ్య, ప్రభు, పోచయ్య ఒగ్గుకథ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లవల్లి గ్రామస్థులు మాట్లాడుతూ డంపింగ్ యార్డును ఎప్పుడైతే ప్రభుత్వం రద్దు చేస్తుందో అప్పుడే మా కుటుంబాలలో ఉగాది సంబరాలు ఉంటాయని అన్నారు. ప్రకృతి ఒడిలో కొన్ని వేల సంవత్సరాల మా పూర్వీకుల నుండి నివాసమున్న మాకు డంపింగ్ యార్డు రావడంతో మా బ్రతుకులు ప్రశ్నార్ధకం అయ్యే ప్రమాదం ఉందని, డంపింగ్ యార్డ్‌ను ప్రభుత్వం విరమించే వరకు కలిసి పోరాడతామని అన్నారు.



నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బానుక నర్మద తదితరులు

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : బానుక నర్మద

**కంటోన్మెంట్, మార్చి 30 ప్రభాతవార్త:** ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆమె పాల్గొన్నారు. అనంతరం పవన్, క్యాటర్స్ పిప్పాల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.

## క్రీడా మైదానాల అభివృద్ధికి రూ.24 కోట్లు : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, మార్చి 29 ప్రభాతవార్త:** కంటోన్మెంట్‌లోని క్రీడా మైదానాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.24 కోట్లు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. శనివారం ఏఓసి సెంటర్ టాపర్ స్టేడియంలో నిర్వహించిన కార్కాన పోలీసులు, కంటోన్మెంట్ మీడియా జట్ల మధ్య నిర్వహించిన క్రికెట్ టోర్న మెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి సహాయ సహ కారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రమేష్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, కార్కాన సిఐ రామక్రిష్ణ, ఎస్‌ఐలు, లకన్ రాజు, రవికుమార్, నరేష్, మీడియా టీమ్ క్యాప్టెన్ వంశీ, సుధీర్, సతీష్, ఎల్లేశ్, వెంకట్, వెంకట్, మాణిక్యాల్‌రావ్ పాల్గొన్నారు.

**సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి...**

**కంటోన్మెంట్, మార్చి 30 ప్రభాతవార్త:** మానవసేవే మాధవ సేవ అనే నినాదంతో స్వర్గ వాటిక ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వ హించడం అభినందనీయమని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, బోర్డు సిఈఓ మధుకర్‌నాయక్, పద్మశ్రీ అవార్డుగ్రహీత ప్రముఖ సమాజ సేవకులు జితేందర్ సింగ్ షంటీ తెలిపారు. ఆదివారం తిరుమలగిరిలోని స్వర్గ వాటిక ట్రస్ట్, ఎస్.వి. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్.వి.చారిటబుల్ మెడికల్ సెంటర్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మెరుగైన వైద్యం వివిధ రకాల డయోగ్నాస్టిక్ పరీక్షలు తక్కువ ధరలతో సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్గ వాటిక పౌండర్ ట్రస్టీ సురేందర్ పాల్‌సింగ్, కార్యదర్శి రాజన్‌సూద్, దయానంద్‌గౌరి, కాంగ్రెస్ నేతలు చిరబోయిన సంతోష్‌యాదవ్, పెద్దాల నరిస్ంహ, సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్‌గుప్త పాల్గొన్నారు.

## అన్ని రుచుల కలయిక ఉగాది : జంపన

**కంటోన్మెంట్, మార్చి 30 ప్రభాతవార్త:** అన్ని రుచుల కలయిక ఉగాది అని, జీవితం అంటే అన్ని వడిదుడుకులు, కష్ట సుఖాలు సహజమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం 1వ వార్డులోని బాపూజీ నగర్, చిన్న తోకట్ట,సంజీవయ్య నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు అజిత్, ప్రేమ్ ముదిరాజ్,



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

నరేందర్, నరిస్ంహ, రామారావ్, శ్రీకాంత్, దుర్గయ్య పాల్గొన్నారు.

## క్రీడలు ఉల్లాసాన్ని ఇస్తాయి : శ్రీనివాస్‌రెడ్డి

**నిజాంపేట్, మార్చి 30, ప్రభాతవార్త :** శ్రీనివాసనగర్‌కాలనీ ఎస్‌ఆర్‌సిఎ బ్యాడ్మింటన్ లీగ్ పోటీలు ఆదివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. పోటీలలో నెగ్గినవారిని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. ఈపోటీలలో కాలనీవాసులే కాకుండా నిజాంపేట్‌లో ఉన్న క్రీడాకారులందరూ పాల్గొనేలా చేద్దామన్నారు. మంచి స్టేడియంలు నిర్మించుకోవడానికి ప్రయత్నిద్దాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగుల మధుసూదన్ రెడ్డి, పంగా శ్రీనివాసరావు, ఫణి, బాలకృష్ణ, ఎస్ ఆర్ డి ఎ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న శ్రీనివాస్‌రెడ్డి...**

**నిజాంపేట్, మార్చి 30, ప్రభాతవార్త :** విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆదివారం శ్రీసీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, కుమార్‌యాదవ్,



ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జుల్ఫీకర్ అలీ

11వ డివిజన్ అధ్యక్షుడు ఏలూరు సత్య(నాని), ప్రేమ్‌కుమార్, శివనాగ రాజుయాదవ్, బిక్షపతి, చిరంజీవి, సాయి, భక్తులు పాల్గొన్నారు.

## పురానాపూల్‌లో ఇఫ్తార్ విందు

**పురానాపూల్, మార్చి 30 ప్రభాతవార్త:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పురానాపూల్ డివిజన్ పరిధిలోని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫకర్ అలీ, పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్‌తోపాటు మజ్లీస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముస్లింలు పాల్గొన్నారు.అంతకుముందు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని తెలుపుతుందన్నారు. అనంతరం శాసనసభ్యులు జుల్ఫకర్‌అలీ, కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్‌లను శాలువ కప్పి సన్మానించారు.

## చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ప్రారంభం

**తార్నాక, మార్చి 30 ప్రభాతవార్త :** తార్నాక కమ్మ సేవ సంఘం అధ్యక్షులు వల్లభనేని వీరభద్రయ్య ఆధ్వర్యంలో తార్నాక ప్రధాన రోడ్డుపై ఆదివారం వేసవి చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ, చలివేంద్రాన్ని ప్రారంభించారు. కమ్మవారి సేవా సంఘం నాయకురాలు మన్నె నాగమల్లేశ్వరి, అడుసుమిల్లి చిట్టివీరయ్య, కాట్రగడ్డ నరేంద్ర బాబు, మాదాల రాధకృష్ణ, తోటకూర చంద్రమోళయ్య, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కిలారి చరణ్, సురేష్ ప్రసాదాలకు, మజ్జిగకు విరాళాన్ని అందజేశారు. నల్లూరి శివరాం ప్రసాద్, కనకమేడల రాంబాబు, ఇస్మాయిల్ రెడ్డి, వీరమాచినేని రమేష్ బాబు, పరిటాల విజయకుమార్, కావూరి

# గ్రేటర్, బోర్డు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

## ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, మార్చి 30 ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, గతంలో బిఆర్‌ఎస్ పార్టీలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే గ్రేటర్,కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిం చేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, రాష్ట్ర ఆర్యవైశ్య ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత పిలుపునిచ్చారు. శుక్ర వారం 7వ వార్డు జయలక్ష్మి గార్డెన్‌లో నిర్వహించిన జై బాపు, జై బీమ్, సై సంవిధాన్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర సమర యోధులను, రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌లను అవ మానిస్తుందని ఆరోపించారు. జై బాపు, జై బీమ్, సై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టు గానే రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్నివిధాలా పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు



కాంగ్రెస్ సంవిధాన్ సమావేశంలో ప్రతిజ్ఞచేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కో-ఆర్డినేటర్ కల్వ సుజాత

తెచ్చారని చెప్పారు. బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం, సామాజిక విప్లవం తీసుకు వచ్చారన తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి రాహుల్‌గాంధీ జై బాపు,జై బీమ్, సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చే నెల 2 నుంచి సంవత్సరం పాటు రాష్ట్ర వ్యాప్తంగా వాడవాడల్లో నిరంతరంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ చైర్మన్ ఆర్.ఆనంద్‌బాబు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు ఆర్.డి.నాగేశ్‌యాదవ్, చిరబోయిన సంతోష్‌యాదవ్, చిరబోయిన వైష్ణవి యాదవ్, బద్రినాథ్‌యాదవ్, పెద్దాల నరిస్ంహ, శ్యామ్‌సన్



శ్రీరామనవమి వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించిన కమిటీ సభ్యులు

## బాలాంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది వేడుకలు

**మెహిదీపట్నం, మార్చి 30, ప్రభాతవార్త :** కార్వాన్ ఉప్పర బస్తిలోని శ్రీ బాలాంజనేయ భక్త సమాజ దేవాలయంలో ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ పూజారి భాను శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉగాది పచ్చడిని భక్తులకు వితరణ గావించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 6న జరిగే శ్రీరామ నవమి వేడుకల బ్రోచర్ ను విడుదల చేశారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఐదవ తేదీ వరకు ప్రతిరోజు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పూజారి తెలిపారు. శ్రీ రామచంద్ర మూర్తి సీతాదేవిల కళ్యాణ వేడుక వైభవంగా నిర్వహించడం జరుగుతుందని స్థానిక భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణ వేడుకలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు గోపి సాగర్, బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు గణేష్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ శ్రీకాంత్ సాగర్, వెంకటేష్ సాగర్, కృష్ణ కుమార్, వాసు సాగర్, మురళి, నాని బస్తీ వాసులు పాల్గొన్నారు

## ఉగాది పంచాగ శ్రవణం

**యూసుఫ్‌గూడ, మార్చి 30, ప్రభాతవార్త :** విశ్వావసు నామ సంవత్సర చైత్రమాస శుద్ధనవమి సందర్భంగా ఉగాది వేడుకలను అంగరంగ వైభవంగా ఆదివారం జరుపుకున్నారు. వి.రామారావునగర్‌లోని శ్రీశ్రీశ్రీ వినాయక శివపార్వతి హనుమాను నాగదేవత నవగ్రహ ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీతో పాటు స్థానిక భక్తులకు పంచాగశ్రవణం వినిపించారు. ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగుల సత్యం, ఎన్ నరసింహా, ఈ.శివయ్య, శుభాష్‌రెడ్డి, యాదగిరి, ఆవుల సంజీవ, రాజాచారి, సత్యనారాయణ, రాము, కిష్టయ్య, రఘుపతి, నరసింగ్‌రావు, సతీష్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు దుస్తులు పంపిణీ

**చార్మినార్,మార్చి 30 ప్రభాతవార్త :** ఉగాది సందర్భంగా ఆదివారం పాతబస్తీ దూద్‌బౌలిలోని అశ్రిత బాలికల హోంలోని బాలికలకు పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు పట్టుదల,క్రమశిక్షణతో చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు.కార్యక్రమంలో నితిన్ శర్మ,అభిషేక్ సక్సేనా,విఠల్‌రెడ్డి,అశ్రిత బాలికల హోం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ వి.పర్వతాలు,మేనేజర్ పి.రాజేశ్వరీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**చార్మినార్, మార్చి 30 ప్రభాతార్త :** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంఘ సేవకులు,రాజేష్ మెడికల్ హాల్ ఎండి కుంట రామకృష్ణ తెలిపారు. రాజేష్ మెడికల్ హాల్ ఫౌండర్ కుంట భీమ్‌రామ్ జ్ఞాపకార్ధం ఆదివారం శాలిబండలోని అక్షయ్ కెబిఆర్ పాలీ క్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎండి రామకృష్ణ మాట్లాడుతూ పేదల కోసం పాతబస్తీలోని పలు బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. డాక్టర్ భరత్ కుంట మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని కోరారు పాతబస్తీలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు.ఉచిత వైద్య శిబిరంలో రాజేష్ మెడికల్‌కు చెందిన సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

### గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తించాలని

## అసెంబ్లీ తీర్మానం చేయడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**సరూర్‌నగర్, మార్చి 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తించి భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేయడంపై జివిఎస్, గోర్ సేన రాష్ట్ర నాయకుడు కేతావత్ బహుగుణ హర్షం వ్యక్తంచేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో 15 కోట్ల మంది బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను అధికార భాషగా గుర్తించాలని అసెంబ్లీలో మంత్రి జూపల్లి కృష్ణారావు తీర్మాణం ప్రవేశపెట్టడం సంతోషకరమని అన్నారు. సిఎంకు, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు, మంత్రి జూపల్లికి ఆయన బంజారాల తరపున ధన్యావాదాలు తెలిపారు.



ఉప్పల్ మినీ శిల్పారామంలో భరత నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

## ఆకట్టుకున్న భరత నాట్య ప్రదర్శనలు

ఉప్పల్, మార్చి 30 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శ్రీ విశ్వవసు నామ సంవత్సరం సందర్భంగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిష్యులు జలసోమనాథశాస్త్రి పంచాంగ పఠనం నిర్వహించారు. ఉగాది విశిష్టతను కాలనుగుణంగా మారే ఋతువులు,వాటి ప్రభావాలు, ద్వాదశ రాశులు, అదాయ, వ్యయాలు, సంవత్సరం పలితాలు, పరిహారాలు గురించి వివరించారు. శిల్పారామం చీఫ్ ఇంజనీర్ లింగయ్య అతిధులను సత్కరించారు. అనంతరం శ్రీరమాదేవి శిష్య బృందం భరత నాట్య ప్రదర్శనలు ఆహుతలను ఎంతో అలరించాయి.

## లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో గ్యాడుయేషన్ వేడుకలు

**ఉప్పల్, మార్చి 30 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో శనివారం 2021-25 బ్యాచ్ విద్యార్థులు పట్టభద్రుల రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి డైరెక్టర్ రెవ.బ్రదర్ జాన్, కరస్పాండెంట్ బ్రదర్ అరుణ్, ప్రిన్సిపల్ జయంతిరెడ్డి పాల్గొన్నారు. పిఐ గ్రూప్ చీఫ్ అడ్వయిజర్ డా.ఎస్.చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు లక్ష్యసాధనలో కృషి చేయాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే విధంగా తమ ప్రతిభ చూపించాలని కోరారు. డైరెక్టర్ రెవ.బ్రదర్ జాన్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో రాణించారని, మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. బ్రదర్ అరుణ్, ప్రిన్సిపల్ జయంతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ వారికి మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యార్థులు ఎనోష్, అభిలాష్, ఉదయ్, రందీప్ తదితరులు పట్టాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ సేవాదళ్ అజంపుర డివిజన్ అధ్యక్షుడిగా మహమ్మద్‌గౌస్

**మలక్‌పేట ,మార్చి 30, ప్రభాతవార్త :** అజంపుర డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా మహమ్మద్ గౌస్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దల జితేందర్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. అజంపుర డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమితులైన మహమ్మద్ గౌస్ ను ఓబిసి సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాబు శ్రీనివాస్, మలక్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ఆకుల రాజు తదితరులు పుష్పగుచ్చలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నెరవేరుస్తామని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ట పరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెగిరెడ్డి మదన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపాలు

### ఎంబిటి అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్

**మలక్‌పేట, మార్చి 30 ప్రభాతవార్త:** పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపాలని ఎంబిటి అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్ పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఎంబిటీ అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్ యాకత్ పూర నియోజకవర్గం ప్రజలకు రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కలిసిమెలిసి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమాన్ని కృషి చేస్తున్నామని తెలిపారు. వందలాదిమందికి రేషన్ కిట్ లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## అడ్డగుట్టలో ఘనంగా ఉగాది వేడుకలు

**అడ్డగుట్ట, మార్చి 30 ప్రభాతవార్త:** అడ్డగుట్ట కార్పొరేటర్ కార్యాలయంలో ఉగాది పండుగ వేడుకలు ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ పార్టీ శ్రేణులు అందరికి శుభాకాంక్షలు తెలియజేసి ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. విశ్వవసు నామ సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. అనంతరం సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను ఆయన నివాసంలో కలిసి ఉగాది శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్కమధు, శ్రీనివాస్ గౌడ్, మనోహర్, సత్తయ్య గౌడ్, దాసరి శ్రీనివాస్, వసంత, ఎల్లయ్య, అమర్, దేవయ్య, నర్సింగ్, అయోధ్య, పొన్నాల, రాజు, మల్లేష్, శంకర్, శ్యామ్‌సన్, సంతోష్, రమేష్, నరేష్, శ్రీశైలం, రాజు, విజయ, రజిత, చిన్న,భాగ్య, అంజమ్మ పాల్గొన్నారు.

**గోషామహల్ నియోజకవర్గంలో...**

**బేగంబజార్, మార్చి 30 ప్రభాతవార్త:** ఉగాది పండుగను పురస్కరించుకుని ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గోషామహల్ నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో ఉగాది పండుగ పర్వదినాన్ని అందరు కలిసి కట్టుగా జరుపుకోవడం సంతోషదాయకన్నారు.మహిళలు తయారు చేసిన పంచడిన్ని అందచేశారు. పురానాపూల్ స్వామి వివేకానందనగర్‌లోని కనకదుర్గమ్మ అమ్మవారికి సంతోషచార్యులు అభిషేకం,అర్చన తదితర పూజాలను నిర్వహించారు. ముస్లింజంగ్‌పూల్‌లోని భూలక్ష్మి దేవాలయం, చుడీబజార్, సిద్దింబర్‌బజార్, గౌలిగూడ, కిషన్‌గంజ్ తదితర ప్రాంతాల్లో ఉన్న ఆలయాలలో తెల్లవారు జామునుంచే భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మాదిగ బంధుమిత్ర సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న బిఆర్‌ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌గౌడ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పచ్చడి పంపిణి అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుమన్‌కుమార్ పాల్గొన్నారు.

**బాలభక్త సమాజ్ ఆధ్వర్యంలో...**

**గోషామహల్, మార్చి 30 ప్రభాతవార్త:** ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనేది తెలంగాణ టిపిసిసి లింగ్విస్టిక్ సెల్ యూత్ చైర్మన్ అశోక్‌సింగ్ మురళీమోహన్‌సింగ్ అన్నారు. ఆదివారం చిన్నబజార్‌లోని చారిత్రాత్మకమైన బాలభక్త సమాజ్ ఆధ్వర్యంలో దేవాలయంలో అమ్మవారికి, శివుడు, హన్‌మాన్‌లకు పూజలు చేశారు. అనంతరం చిన్నారులకు పచ్చడి తయారుచేసి చిన్నారులకు అందచేశారు.

## ఘనంగా భూలక్ష్మీ దేవి బ్రహ్మోత్సవాలు

**కంటోన్మెంట్, మార్చి 30 ప్రభాతవార్త :** కంటోన్మెంట్ టికెట్ బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీభూలక్ష్మమ్మ దేవాలయంలో ఆదివారం శ్రీచక్ర సింహాసనేశ్వరి స్వయంభు శ్రీ శ్రీ భూలక్ష్మి దేవి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్‌నాయక్, నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదామల్లికార్జున్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఆలయ నిర్వాహకులు సోషల్ వర్కర్ జెట్టి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు.

## ప్రజలకు అమ్మ వారు ఆశీస్సులు అందించాలి : కార్పొరేటర్

**బేగంపేట మార్చి 30,ప్రభాతవార్త :** నూతన తెలుగు సంవత్సరాది ఉగాది విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆశీస్సులు అందించాలని రాంగోపాల్‌పేట కార్పొరేటర్ దంపతులు చీరె సుచిత్ర శ్రీకాంత్‌లు అమ్మవారిని కోరుకున్నారు.ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో కార్పొరేటర్ దంపతులు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ ఉగాది ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని,అందరినీ ఆయు రారోగ్యాలతో అమ్మవారు చల్లగా చూడాలని కోరుకున్నారు. కార్పొరేటర్ వెంట బీజేపీ నాయకులు కార్యకర్తలు అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## నవజీవన్‌నగర్ కాలనీ అభివృద్ధికి కృషి : రామ్మోహన్‌రావు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 30, ప్రభాతవార్త :** నవజీవన్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని రామ్మోహన్ రావు అన్నారు. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, ప్రధానకార్యదర్శిగా ఆర్ కె రాజు పటేల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవజీవన్ నగర్ కాలనీ అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించి, స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్, కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ విశ్వనాథన్, కోశాధికారి దయానంద్, వైస్ ప్రెసిడెంట్, సురేష్ సింఘానియా, రవీందర్, అడ్వైజర్ సురేందర్ రెడ్డి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బైండ్ల కులస్తుల క్యాలెండర్ ఆవిష్కరణ

**యూసుఫ్‌గూడ, మార్చి 30, ప్రభాతవార్త :** బైండ్ల కులస్తులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ముఖ్య సలహాదారులు బైండ్ల నరసింహ అన్నారు. శ్రీ విశ్వనామ సంవత్సర క్యాలెండర్‌ను వివిధ జిల్లా ప్రతినిధులతో కలిసి అల్లాపూర్ డివిజన్ పరిధిలోని హరినగర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీతోపాటు సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లా కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఎస్సీ బీలో ఎస్ నెంబర్ 10లో ఉన్న బైండ్ల కులస్తులు ఇన్ని రోజులు కుల వృత్తిని మాత్రమే నమ్ముకుని విద్య, ఉద్యోగ, వ్యాపార, పారిశ్రామిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారని యువకులు విద్యార్థిని విద్యార్థుల దృష్టిని చదువుపైకి మళ్లించి వారిని ఆ దిశగా ప్రోత్సహించడమే కుల సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బైండ్ల కుల సంఘం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బైండ్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా కార్యదర్శి బైండ్ల యాదగిరి జిల్లాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, AT HYDERABAD**

**O.A. No.77 of 2025**

Between:
Canara Bank,
Jubilee Hills-II, Journalist Colony,
Hyderabad, Telangana – 500034.
Rep by its Principal Officer and
Branch Manager ...Applicant
And
M/s Gandham Digital Prints,
Rep. by its Proprietor Banoth Vijaya,
W/o Bhaskar Reddy, Shop at: 1-1-123/A,
Rear Portion of main road, RTC X roads,
Chikkadpally, Hyderbad-500020.
Also at
R/o H.No. 2-2-20/B/4, Plot No-8,
Ruhat Nagar, DD Colony, Hyderabad,
Telangana-500013. ....Defendants

Whereas, the Hon'ble Tribunal is pleased to issue summons on the said Application u/s 19(4) of the RBD Act, 1993 filed against you for recovery of a sum of **Rs.32,23,260.17/-** together with future interest, costs and for other reliefs (application along with copies of documents etc., annexed/ can be obtained from the counsel).

In accordance with sub-section(4) of the section 19 of the Act, you the defendants are directed as under:-

1. To show cause within 30 days of the service of summons as to why the reliefs prayed for should not be granted;
2. to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
3. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial No. 3A of the original application pending hearing and disposal of the Application for attachment of properties;
4. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business and of the assets and properties specified or disclosed under serial No. 3A of the original application without the prior approval of the Tribunal;
5. You shall be liable to account for sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
6. You are also directed to file Written Statement with a copy thereof furnished to the applicant and to appear before The Debts Recovery Tribunal-II at Hyderabad on **30-04-2025** at 10:30 AM failing which the application shall be heard and decided in your absence.

**(BY ORDERS OF THE HON'BLE DRT-II, AT HYDERABAD)**
**N.INDIRA**
**ADVOCATE**
# 6-4-471, Krishna Nagar Colony,
Opp : Gandhi Hospital, Bholakpur,
Secunderabad-500 080
Phone : 8297990000; 29705178
Counsel for Applicant/Bank



**IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM II ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MALKAJGIRI AT : KUSHAIGUDA**

**O.S. No. 257 OF 2025**

Between:
**1) Selvi Mohan,** W/o. Late A. Sekhar Mohan @ Ashir Sekhar Mohan, Age: 50 Years, Occ: Housewife,
**2) A.M. Gipson,** S/o. Late A. Sekhar Mohan @Ashir Sekhar Mohan, Age: 28 years, Occ: Private Employee
Both R/o. H.No. 2-2-93/13, Dwarakapuri Colony, Macha Bollarum, Alwal, Tirumulgerri, Hyderabad -500010
... Plaintiffs
And
**1) The Mandal Revenue Officer,** Bolarum, Office at Lakshmi Enclave Road No. 2, Ayyappa Nagar Colony, Ambedkar Nagar, Bolarum, Secunderabad, Telangana 500010.
**2) All Concerned** ...Defendants
To,
**ALL CONCERNED**

Please take notice that the above Plaintiffs have filed the above O.S. No. 257 of 2025 for declaration of legal heir. The above case is posted on **15/04/2025** for your appearance and if any person who are having objection may appear at 10.30 AM before this Hon'ble Court personally or through your counsel. In case if you fail to appear, the matter will be decided in your absence.

**(BY ORDER OF THE HON'BLE COURT)**
Sd/- **G. M. UMA MAHESWARI, B.Com,M.A.(PPM), LLM**
Advocate,
H.No.20-463, Ekalavya Nagar, Malkajgiri-500047. **PH:9885239228**


# ఆధారం లేని పేదలకు భరోసా..కారుణ్య వెల్ఫేర్ సొసైటీ

**నిజాంపేట్, మార్చి 30, ప్రభాతవార్త :** సాటి మనిషికి సహాయం చేయాలని తపనతో ఒక సంస్థగా ఏర్పడి ఆధారం లేని నిరుపేదలకు భరోసాను నింపుతున్న కారుణ్య వెల్ఫేర్ సొసైటీ పనితీరు రేపటి తరాలకు ఆదర్శనీయంగా నింపుతుంది. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు వారి అవసరా లను తీర్చే కుటుంబపెద్దగా కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వెన్నుదన్నుగా ఉంటూ అనేక సేవ మార్గంలో నిరు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతుంది. కుల మతాలకు అతీతంగా కాదేది సాటి అంటూ తమకు తోచిన విధంగా అన్ని రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ఆదర్శంగా నిలిచింది. విద్య వైద్యం సంక్షేమంతో పాటు ఆహారం, వస్త్రాలు ఇతర న్యాయ సేవల కోసం పేదలకు అందించి తమదైన శైలిలో సేవా కార్యక్రమాల్లో ముందుకు దూసుకెళ్తుంది. సమాజానికి మంచి చేయాలని దృఢ సంకల్పంతో కరోనా విపత్తు సమయంలో 2020 సంవత్సరంలో డాక్టర్ దాసి నాగరాజుచే స్థాపించబడింది. కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఒక సేవా సంస్థగా సమాజానికి అంకితభావంతో సేవలు అందిస్తోంది. దీనికి ప్రధాన లక్ష్యం ఆర్థికంగా వెనుకబడినవారికి, అనాథలకు, వృద్ధులకు, వికలాంగులకు, విద్యార్థులకు, ఇతర అవసరమైన వారికి సహాయాన్ని అందించడమే. ఈ సంస్థ తమ స్వచ్ఛంద సేవల ద్వారా ప్రజలకు వెలుగుని,



పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

భరోసాను అందిస్తోంది.

**లక్ష్యాలు...**

ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అవసరమైన వారికి వైద్య సహాయం. పేద పిల్లలకు ఉచిత విద్య, స్కాలర్‌షిప్‌లు, పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ అందించడం. అనాథాశ్రమాలు, వృద్ధాశ్ర మాలు, వికలాంగుల సంరక్షణ కేంద్రాలకు అవసర మైన సహాయాన్ని అందించడం. ప్రకృతి విపత్తుల సమయంలో సహాయ కార్యక్రమాలు, ఆహార పంపిణీ, దుస్తుల పంపిణీ. నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు అందించడం.

**సంస్థ విశేషాలు...**

కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఎన్నో గొప్ప సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, దాతలు కలిసి ఈ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్నారు. కారుణ్య వెల్ఫేర్ సొసైటీ సమాజానికి వెలుగుని, ఆదరణను అందించే గొప్ప వేదిక. దీనికి మద్దతుగా ముందుకు వచ్చి మనం కూడా ఒక భాగం అవ్వాలి. మనం కలిసికట్టుగా పనిచేస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది.

"సేవే పరమో ధర్మః" అనే సూత్రాన్ని పాటిస్తూ, ఈ సంస్థ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలలో మార్పును తీసుకువస్తోంది. సేవలోనే ఆనందం, సేవలోనే మన జీవితం ఉజ్వలంగా మారుతు ముందుకు సాగుతుంది.



### తెలుగింటి ఆడపడుచు

## చిత్రాన్ని గీసిన పెన్సిల్ ఆర్టిస్ట్ ఆగమప్ప

**సిర్గాపూర్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కడపల్ గ్రామానికి చెందిన మూగ కళాకారుడు జి.ఆగమప్ప ఉగాది పండగను పురష్క రించుకుని మామిడి కొమ్మల మధ్య తెలుగింటి ఆడపడుచు చిత్రాన్ని గీసి ప్రజల మనుసును దోచుకున్నాడు. చిత్రంలో మహిళ తెలుగింటి సంస్కృతి చీర కట్టులో చెరుకు గడల మధ్య షడ్రుచుల పచ్చడితో ఉన్న చిత్రాన్ని చూసి ప్రజలు కళాకారుడి నైపుణ్యానికి ఔరా అనుకున్నారు.

## ఉగాది పచ్చడి పంపిణీ

**.దుద్యాల్,మార్చి30, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని దుద్యాల్ గేట్ దగ్గర చలివేంద్రాన్ని మ్యాకం ప్రభాకర్, కుటుంబ సభ్యులు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మ్యాకం లక్ష్మమ్మ, నారాయణ జ్ఞాపకార్థంగా 10 ఏళ్ల నుండి చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ఉగాది రోజున చలివేంద్రం ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందని నిర్వాహకుడు మ్యాకం ప్రభాకర్ అన్నారు.
ఉగాది పర్వదినాన ప్రత్యేకమైన పచ్చడిని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మ్యాకం శ్రీనివాస్, మ్యాకం వేణు, శాసం వెంకటయ్య, సంజీవ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ, సురేష్, మహేష్, పకీరప్ప, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### వనదుర్గా మాతను దర్శించుకున్న కలెక్టర్, అదనపు కలెక్టర్ దంపతులు

**పాపన్నపేట, మార్చి 30, ప్రభాతవార్త:**
తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఏడుపాయల్లో కొలువున్న వనదుర్గా భవాని మాత ఆలయాన్ని మెదక్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ దంపతులు దర్శించుకుని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి కలెక్టర్, ఆదనపు కలెక్టర్ తమ కుటుంబ సభ్యులతో వేరు వేరుగా ఆలయానికి చేరుకోగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయానికి పండగను పురష్కరించుకుని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, నర్సింలు, వరుణాచారి, బత్తిని రాజులు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, రాము శర్మలే వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.


మల్లారెడ్డికి నియామక పత్రాన్ని అందచేస్తున్న మంత్రి దామోదర్

## ఆత్మ కమిటీ చైర్మన్‌గా మల్లారెడ్డి

### -నియామకపత్రం అందచేసిన మంత్రి దామోదర్

**చౌటకూరు, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చక్రియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తిమ్మారెడ్డిపల్లి మల్లారెడ్డిని జోగిపేట ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమిస్తూ శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ నియామకపత్రాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. జోగిపేట వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడిఏ) పరిధి లోకి వచ్చేనఅందోలు పుల్‌కల్, చౌటకూరు, హత్నూర మండలాలతో అగ్రి కల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ(ఏటిఎంఏ ఆత్మ)గా వ్యవహరిస్తారు. ఆత్మ కమిటి చైర్మన్‌తోపాటు మరో 29 మంది సభ్యులను నియ మిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. నియమాక పత్రం అందుకున్న మల్లారెడ్డి మంత్రి దామోదర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పదవికి వన్నె తెస్తానని హామి చేశారు.

### వనదుర్గా మాతను దర్శించుకున్న కలెక్టర్, అదనపు కలెక్టర్ దంపతులు

పాపన్నపేట, మార్చి 30, ప్రభాతవార్త: తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకుని ఆదివారం ఏడుపాయల్లో కొలువున్న వనదుర్గా భవాని మాత ఆలయాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ దంపతులు దర్శించుకుని ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి కలెక్టర్, ఆదనపు కలెక్టర్ తమ కుటుంబ సభ్యులతో వేరు వేరుగా ఆలయానికి చేరుకోగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయానికి పండగను పురష్కరించుకుని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, నర్సింలు, వరుణాచారి, బత్తిని రాజులు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, రాము శర్మలే వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

### ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్


ఉగాది పురస్కారం అందుకుంటున్న మల్లికార్జున్

**కొమురవెల్లి, మార్చి 30, ప్రభాతవార్త :** తెలంగాణ భాష సంస్కృతిక, దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన ఉగాది పురస్కార వేడుకల్లో మండల కేంద్రం లోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఉగాది పురస్కారం అందుకున్నారు. రెవెన్యూ నప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామ అయ్యర్, దేవాదాయ,ధర్మాదాయ కమిషనర్ శ్రీధర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

### నాచగిరిలో ఘనంగా కలశాభిషేకం


ఆలయంలో కలశ పూజ నిర్వహిస్తున్న వేదపండితులు

**వర్గల్, మార్చి 30 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రంలో 12 రోజులుగా ఆధ్యాత్మిక అనుభూతు లను పంచిన స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆదివారం అష్టోత్తర శత ఘటాభిషేకంతో ముగిశాయి. చివరి రోజు అర్చకులు ఆలయ మండపం లో 108 కలశాల స్థాపన చేశారు. ఆలయ నిర్వహణాధికారి విశ్వనాథ శర్మ నేతృత్వంలో శాస్త్రోక్తంగా కలశ పూజ నిర్వహించారు. పూర్ణ కలశం తో ఆలయ ప్రదక్షిణ, నృసింహ నామార్చనలు, మంత్రోశ్చరణల మధ్య మూలవరులకు మహాభిషేకం జరిపారు. అనంతరం పట్టువస్త్రాలు, స్వర్ణా భరణాలు, మల్లె, జాజి తదితర పూలమాలలతో విశేష అలంకరణ చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా భక్తులు నాచగిరేషున్ని దర్శించు కొని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయ పురోహితులు కాసుల రాధాకృష్ణశర్మ సిద్ధాంతి పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్, పాండు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఉగాది వేడుకలు

**కొల్చారం, మార్చి 30 ప్రభాతవార్త:** మండలంలో ఆదివారం ఉగాదిని పురస్కరించుకొని ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. భక్తులు మొక్కులు చెల్లించుకుకొని పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో దేవతా మూర్తులకు బండ్ల ఊరేగింపు నిర్వహించారు. కొల్యారంలోని కోటమ్మ, పోచమ్మ, దుర్గమ్మ, హనుమాన్ మందిర్, కాళికా దేవి, అమ్మోరు గుళ్ళు, వెంకటేశ్వరస్వామి ఆలయాల చుట్టూ బండ్ల ఊరేగింపు నిర్వహించారు.


దేవతామూర్తులకు బండ్లను ఊరేగిస్తున్న దృశ్యం

# సిద్దిపేట జిల్లాలో ఘనంగా ఉగాది వేడుకలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలో నూతన తెలుగు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని ఆదివారం ప్రజలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. తీపి, వగరు, చేదు, తదితర షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని సేవించి రాబోయే రోజుల్లో ఎదు రయ్యే ఒడిదొడుకులను ఎదుర్కొనే సామార్థ్యాన్ని కలిగించాలని ఇష్టదైవాలకు పూజలు చేశారు. పండగ రోజున పలు దేవాలయాలు కిటకిటలా డాయి. దేవాలయాల్లో వేదపండితులు పంచాంగాన్ని పఠించారు. ఋతువులు, సామాజిక స్థితిగతులను ముందుగానే వివరించారు. ఇళ్లను పచ్చని తోరణా లతో అందంగా అలంకరించారు. గ్రామాల్లోని బ్రాహ్మ ణోత్తములచే పంచాంగ పఠనం గావించి రానున్న మంచి చెడులను, రాశిఫలాలను తెలుసుకున్నారు. వెంకటేశ్వరస్వామి, కోటిలింగాల దేవాలయాలతో పాటు వివిధ అలయాల్లో పంచాంగపఠనం చేశారు.


కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ...**
సిద్దిపేటలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాల యంలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాంగ శ్రావణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సిఎం రేవంత్‌రెడ్డి పాలనను దేవుళ్ల సైతం ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.ఈ యేడు పంటలు సమృద్ధిగా పండి రైతులు సంతోషంగా ఉంటారని తెలిపారు. ఉగాది పండుగ ప్రజలందరీ జీవితాల్లో వెలుగులు నింపాలని నూతన ఉత్తేజం తో ముందుసాగాలన్నారు. పేదల సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి నాయత్వంలో రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ సర్కారు పేదలకు అండగా నిలుస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు గంప మహేందర్‌రావు, జీవన్‌రెడ్డి, కలీం, ముద్దం లక్ష్మీ, పూజల గోపికృష్ణ, బిక్షపతి, మహిపాల్‌రెడ్డి, ఎర్ర మహేందర్, చిరంజీవి, లత రెడ్డి, రజిని, సన జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

**బ్రాహ్మణ పరిషత్‌లో...**
సిద్దిపేట బ్రాహ్మణ పరిషత్‌లో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించి పంచాంగ శ్రవణం గావించారు. ఉగాది కవిసమ్మేళనం నిర్వహించి వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులను సత్కారించారు. కార్య క్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు, బ్రాహ్మణ పరిషత్ ప్రతినిధులు, కౌన్సిలర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ మార్కండేయ దేవాలయంలో**
జిల్లా కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలంలో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. గణపతిపూజ, మహా శివుని అభిషేకం, శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం వేద పండితులు సకినాల కృష్ణమూర్తి పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాముని రాజేశం, మల్లికార్జున్, శ్రీహరి, రవితేజ, అంకం రాజేశం, సిరివాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వరుడి ఉత్సవాలు

### -హాజరైన మాజీ ఎంపి బిబి పాటిల్

**చౌటకూరు, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో పురాతనమైన అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలు ఉగాది పర్వదినం అయిన ఆదివారం నేత్ర పర్వంగా ప్రారంభం అయ్యాయి. ఉత్సవాల ప్రారంభోత్సవాలకు మాజీ ఎంపి, బిజెపి నేత బిబి పాటిల్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఉత్సవాలకు హాజరైన మాజీ ఎంపి బిబి పాటిల్‌ను ఉత్సవ కమిటీ నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి శాలవాతో సత్కరించారు. ఆదివారం విశ్వవసు నామ సంవత్సరం చైత్ర పాడ్యమి (మార్చి 30) నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగు తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆల యంలో ద్వజారోహణం, అభిషేకం, పంచాంగ శ్రావణం, బండ్ల తిరుగుట, స్వామి వారికి రథోత్సవ కార్యక్రమాలు నేత్ర పర్వంగా నిర్వహించారు. మూడు రోజులపాటు ఉత్సవాలను కొనసాగనుండటంతో ఆలయ పరిసరాల్లో మిఠాయి,చిన్నపిల్లల ఆటబొమ్మల వస్తువుల, టీకొట్టు దుకాణాలు వెలిసాయి. ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు తీర్థాల రామకృష్ణ పంచాంగ పఠనం వినిపించారు. గ్రామానికి చెందిన కటకం సుధాకర్‌గౌడ్–సంధ్యారాణి దంపతులు ఆలయంలోని మహాశివలింగానికి మూడవ కన్నును బంగారంతో చేయించి బహుకరించారు. ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలైన పోసానిపల్లి, సరాఫ్‌పల్లి గ్రామాల నుంచి ఎడ్ల బండ్లు తరలిరాగా చౌటకూరులో ప్రధాన వీధుల గుండా ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఇదిలాఉండగా ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఉగాది పండగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రధాని మన్ కీ బాత్‌ను వీక్షించిన బిజెపి నాయకులు

**నర్సాపూర్, మార్చి 30, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం నర్సాపూర్ బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు వీక్షించారు. ఈకార్యాక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్‌యాదవ్ హాజరై ప్రధాని మోడి మన్‌కీ బాత్ కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. మోడి దేశాన్ని ఏవిధంగా అభివృద్ధిని చేయాలోనన్న తదితర విషయాలను ప్రధాని మోడి ఆలోచనలు తెలియ జేశారు. ఈ ప్రధాని మోడి మన్‌కీ బాత్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ తోపాటు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాజమణి యాదవ్ గారు, బిజెపి సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, రమేశ్‌యాదవ్,బిజెపి నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, బిజెపి నాయకులు దేవేందర్ యాదవ్, కార్తీక్ ముదిరాజ్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.


మన్ కీ బాత్‌ను వీక్షిస్తున్న బిజెపి నాయకులు తదితరులు


బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్

## ఆర్ట్ కాంపిటీషన్‌లో విద్యార్థుల ప్రతిభ

**గజ్వేల్, మార్చి 30 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో ఆల్ఫా ఒమేగా స్కూల్ విద్యార్థులు ముంబై ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్‌లో పాల్గొనడం జరిగిందని ఒమేగా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలత, కరస్పాండెంట్ ప్రేమ్, ఆర్ట్ టీచర్ జ్యోతిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంబై ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్‌లో తమ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారని, తమ పాఠశాల నుండి 3వ తరగతి నుంచి నాగపురి మనుశ్రీ, 6వ తరగతి నుంచి కర్రె శ్రావణి, 7వ తరగతి నుంచి పుల్లోరి జగన్నాథ్‌చారి, 4వ తరగతి నుంచి పైడకుల సాత్విక్‌కుమార్, 2వ తరగతి నుంచి పోలుపర్తి కార్తిక, ముంద్రాతి వేదాన్విక, 3వ తరగతి నుంచి నాయిని కార్తీక, 6వ తరగతి నుంచి గూండ్రు సంకీర్తనలు కలరింగ్ కాంపిటీషన్‌లో బహుమతి మరియు మల్టీ కలర్ ఎల్‌సిడి రైటింగ్ పాడ్, ట్రోఫీ, జి షేప్డ్ లెడ్ లాంప్ విత్ ట్రోఫీ, బోట్ ఎక్సటెండ్ కంపెనీ స్మార్ట్ వాచ్, స్పెక్టకులర్ పెర్ఫార్మెన్స్ అవార్డులు గెలుచుకున్నారు. 5వ తరగతి పుల్ల సాత్విక, 4వ తరగతి బీడ అజయ్, దారనాసి అవంతిక, దండు ఆదిత్య, మంద స్వారస్య హాండ్ రిటన్ కాంపిటీషన్‌లో స్పెక్టకులర్ పెర్ఫార్మెన్స్ అవార్డు, ఇనస్పేషన్ అవార్డు, 7వ తరగతి వర్ష, తలకొక్కుల అష్మిత, కర్నాల కార్తిక్, యశ్వంత్‌కుమార్‌మిశ్రా కార్టూన్ మేకింగ్ కాంపిటీషన్‌లో ఇంటర్నేషనల్ మెడల్స్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పలు కాంపిటీషన్‌లో పాల్గొని తమ విద్యార్థులు ప్రతిభ చాటినందుకు సంతోషంగా ఉందన్నారు.

## ఊరూరా ఉగాది పండగ వేడుకలు

### వేద పండితుల అధ్వర్యంలో పంచాంగ శ్రవణం

**నర్సాపూర్, మార్చి 30. ప్రభాతవార్త :** మండలంలో ఉగాది సంబరాలు ఆదివారం కనుల పండుగగా జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీఆదిలక్ష్మినారా యణ ఆలయంలో వేదపండితుల గౌడిచర్ల హరిప్రసాద్‌శర్మ అధ్వర్యంలో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. అలాగే గ్రామాల్లోనూ పండితులు పంచాంగ శ్రవణం గావించారు.అంతేగాక వేపపువ్వు, తీపి, పులుపు, వగరు, బెల్లం, మామిడి కాయలతో షడ్రుచులతో కూడిన పచ్చడి తయారు చేసుకోని కుటుంబసభ్యులు కలిసి పచ్చడిని సేవించారు. శ్రీఆదిలక్ష్మినారా యణ స్వామి ఆలయంలో సాయంత్రం వేద పండితులు గౌడిచర్ల హరిప్రసాద్ శర్మ ఆధ్వ ర్యంలో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్‌యాదవ్,జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్,వ్యాపారవేత పైడి శ్రీధర్‌గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ మాచునూరి రాజుయాదవ్, నాయకులు రమణారావు, పాప గారియాదగౌడ్, మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉండాలి

### రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, మార్చి 30, ప్రభాతవార్త**
ప్రజలు ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉండాలని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని హోటల్స్ యజమానులకు ఒక్కో హోటల్‌కు 100 టీ గ్లాసు లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ హోటల్‌లో టీ తాగేటప్పుడు ప్లాస్టిక్ గ్లాస్‌ల లో తాగడం వల్ల అనేక రోగాలు వస్తున్నాయని, అందుకే స్టీల్ గ్లాసులు పంపిణీ చేయడం జరిగిం దన్నారు.ఇకపై గ్రామాలలో సైతం స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేస్తామని వాటిని మహిళా సంఘాల ద్వార నడిపిస్తూ లాభం ఆశించకుండా మెయింట నెన్స్ చార్జీలు మాత్రమే వసూళ్లు చేయడం జరుగు తుందన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లిగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,మార్కెట్ కమిటి చైర్మెన్ తిరుపతిరెడ్డి,వైస్ చైర్మెన్ బంక చందు,మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్‌తో పాటు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అనితశ్రీవాస్ తదితరులు ఉన్నారు.

**మంత్రి క్యాంపు కార్యాలయంలో...**
ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఉగాది పంచాంగ శ్రావణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలకు మంత్రి స్వయంగా ఉగాధి పచ్చడితో పాటు అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు విశ్వాసునామ సంవత్సర ఉగాధి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పండగ నుండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు వివరించారు.


మార్నింగ్ వాకర్స్‌తో మంత్రి పొన్నం ప్రభాకర్

**మార్నింగ్‌వాక్‌లో పాల్గొన్న మంత్రి...**
ఆదివారం ఉదయం రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టణంలోని ప్రధాన వీధుల్లో మార్నింగ్ వాక్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎల్లమ్మ చెరువు కట్టపైకి చేరుకుని యోగా ఆసనాలు చేస్తూ మార్నింగ్ వాకర్స్‌తో మాట్లా డారు. ప్రతీ ఒక్కరు కచ్చితంగా వాకింగ్,జాగింగ్ లాంటివి చేస్తూ వారి ఆరోగ్యాలను కాపాడు కోవాలన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విద్యార్థి మృతి

### -విద్యార్థి కుటుంబానికి రూ. 15 లక్షల పరిహారం అందించాలి

### -మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు డిమాండ్

**సిర్గాపూర్, మార్చి 30, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి నిఖిల్ మృతి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే చోటు చేసుకుందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తీన్నరు హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 83 మంది గురుకుల విద్యార్థులు మృతి చెందినా కాంగ్రెస్ ప్రభుత్వానికి దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతుండటంతోనే గురు కులంలో మరో విద్యార్థి అనంత లోకాలకు చేరిపోవాల్సి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక గురుకులంలో 400 మంది విద్యార్థులనే చూసుకోలేక పోతున్న ప్రభుత్వానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో 2వేల మంది విద్యార్థులను ఎలా చూసుకుం టారో అన్న సంక్షయాన్ని వ్యక్తం చేశారు. గురుకులాల్లో విద్యను అందు కుంటున్న దళిత, బహుజన, విద్యార్థుల ప్రాణాలను రక్షించే చర్యలు చేపట్టాలని మృతిచెందిన విద్యార్థి నిఖిల్ కుటుంబానికి రూ. 15లక్షల పరిహారం అందించాలని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## వెల్దుర్తి మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు

### -అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పణ, బోనాల ఊరేగింపు


అమ్మవారికి ఒడి బియ్యం సమర్పిస్తున్న భక్తులు

**వెల్దుర్తి, మార్చి 30 ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా ఆదివారం తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. గంగపుత్రుల ఆధ్వర్యంలో స్థానిక నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ దేవతా మూర్తులకు ప్రతిసారి లాగే ఈ యేడు భక్తులు అశేషంగా పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం దప్పు చప్పుళ్లతో బోనాల ఊరేగింపు, చలువ పందిరి ఊరేగింపుతో వెల్దుర్తి గ్రామం గంగపుత్రులు అత్యంత భక్తిశ్రద్దలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ఎంతో భక్తిశ్రద్దలతో అమ్మవారికి ఒడి బియ్యం సమర్పిస్తూ కొబ్బరికాయలు కొట్టి తాము కోరిన కోర్కెలు తీర్చేదేవతగా అమ్మవార్లకు ప్రత్యేక మొక్కలు చెల్లించుకుంటూ అత్యంత భక్తిశ్రద్దలతో కార్యక్రమాన్ని నిర్వహించి, బోనాలను సమర్పించారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు బాలరాజ్, నగేష్, శ్రీనివాస్, కృష్ణ, మహేష్, రమేష్, నరసింహులుతో పాటు గంగపుత్ర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో చలువ పందిరి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే మండలం లోని రాజారాజేశ్వరి ఆలయం వద్ద గిరీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. విశ్వావసు నామ సంవత్సరం లో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని, రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అలాగే చర్లపల్లి గ్రామంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాంగం శ్రవణం పురోహితులు గిరీష్ శర్మ ఆధ్వర్యంలో చదివి వినిపించారు. ఈ ఏడు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని రైతులు సస్యశ్యామలంగా ఉంటారని అన్నారు.

## విద్యార్థులకు రాష్ట్ర స్థాయి అవార్డులు



ఒలంపియాడ్ రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకుంటున్న విద్యార్థులు

**హుస్నాబాద్ టౌన్, మార్చి 30, ప్రభాతవార్త :** కొద్ది రోజుల క్రితం ఏకలవ్య ఇంటర్ స్టేజ్ ఒలంపియాడ్,ఐఐటి అవార్డుల ఎంపికలో భాగంగా రాష్ట్ర వాప్తంగా నిర్వహించిన పరీక్షలలో పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభచూపి రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికయ్యారు. పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని సాత్వికతో పాటు 8వ తరగతి విద్యార్థిని వైష్ణవి,7వ తరగతి విద్యార్థి ఆర్ శరత్‌కుమార్,6వ తరగతి విద్యార్థి సాయి హవిష్‌లకు ఆదివారం రోజున హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో గల టిసిసి క్లబ్‌లో ఏకలవ్య ఇంటర్ స్టేజ్ ఒలంపియాడ్,ఐఐటి అవార్డులను నిర్వాహకులు హైదరాబాద్ ఫార్మర్ సీఈవో టెక్ మహేంద్ర బిపివో గంగినేని విజయ్‌కుమార్ చేతుల మీదుగా అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్ర రాజేందర్,కరస్పాండెంట్ అల్లి శైలేందర్‌లు తెలిపారు. అవార్డులకు ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు.

## ప్రైవేటు ఆసుపత్రి ఎదుట అర్థరాత్రి వరకు ఆందోళన

**గజ్వేల్, మార్చి 30 (ప్రభాతవార్త):** వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ కూతురు మృతిచెందిందని రాయపోల్ గ్రామానికి చెందిన ఉమారాణి, శ్రీకాంత్‌తో పాటు బాధిత కుటుంబీకులు గజ్వేల్‌లోని ప్రైవేటు ఆసుపత్రి ఎదుట అర్థరాత్రి వరకు ఆందోళన చేపట్టారు. సిఐ సైదా బాధితులను, ఐఎంఎ వైద్యులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి మాట్లాడినా బాధితులు తగ్గలేదు. దీంతో సుమారు రాత్రి 2 గంటల వరకు ఆసుపత్రి ఆవరణలో చిన్నారి సాన్విక బంధువులు బైఠాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఐఎంఎ వైద్యులను అడుగగా మాది ఎలాంటి పొరపాటు లేదని మీరు చట్టపరంగా కేసు నమోదు చేసుకోవచ్చని తెలపడంతో ఆగ్రహానికి గురైన బంధువులు ఆసుపత్రి వద్దనే బైఠాయించారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే పాప మృతిచెందిందని తల్లిదండ్రులు రోధించారు. వారం రోజుల నుండి చికిత్స చేసినా కూతురు మరణించడం తట్టుకోలేకపోతున్నామన్నారు. శనివారం అర్థరాత్రి వరకు ఆసుపత్రి వద్ద ఉండడంతో స్థానిక పోలీసులు సాన్విక మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. దీంతో ఉదయం బాధితులు మరోసారి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడంతో పోలీసులు మరోసారి ఐఎంఎ వైద్యులతో సంప్రదించి సాన్విక కుటుంబీకులకు నచ్చజెప్పి చిన్నారి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మొత్తానికి శనివారం మధ్యాహ్నం చిన్నారి మృతిచెందినప్పటి నుండి ఆదివారం మధ్యాహ్నం వరకు ఆసుపత్రి వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. వివిధ పోలీస్‌స్టేషన్ల నుండి పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఆసుపత్రికి బందోబస్తు కల్పించారు.

## సొసైటీ చైర్మన్‌కు సతీ వియోగం

**పాపన్నపేట, మార్చి 30, ప్రభాతవార్త:** కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్‌కు ఆదివారం సతీ వియోగం కల్గింది. ఆదివారం మధ్యాహ్నం రమేష్ సతీమణి సుజాతమ్మ (59) ఇంట్లో ప్రమాదావశాత్తు మెట్లపై నుంచి జారిపడి తీవ్ర గాయాలకు గురై మృతి చెందింది. సుజాతమ్మకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆదివారం సాయంత్రం కొత్తపల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జరిగిన అంత్యక్రియలకు మండల పరిధిలోని ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని సుజాతమ్మకు కన్నీటివీడ్కోలు పలికి రమేష్‌ను పరామర్శించారు.